# మూడోసారి విఠల్‌రెడ్డిదే గెలుపు

- బీఆర్‌ఎస్ నాయకులు
- గ్రామగ్రామాన ప్రచారం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన



బైంసాటౌన్ : మాటేగాంలో ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు



లోకేశ్వరం : పథకాలపై అవగాహన కల్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

లోకేశ్వరం, అక్టోబర్ 29: ఈ సారి ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. కిష్టాపూర్ గ్రామంలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు గడపగడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ మండల నాయకులతో కలిసి ప్రజలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి బీఆర్‌ఎస్ సంక్షేమ పథకం అందిందని, ప్రజలు గ్రహించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ లలితా భోజన్న, సింగిల్ విండో చైర్మన్ రత్నాకర్ రావు, సర్పంచ్ శైలజా నరేందర్ రెడ్డి, భీంరావు, ఎంపీటీసీ అనిల్, నాయకులు నాలం గంగాధర్, సుదర్శన్ రెడ్డి, కపిల్, దడిగే రవి, దిగంబర్, ప్రశాంత్, సుధాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

బైంసాటౌన్, అక్టోబర్ 29 : అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్‌ఎస్ శ్రేణులు ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మాటేగాం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయ కులు జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించా రు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ జడ్పీటీసీ సూర్యకాంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్, సర్పంచ్‌లు సంజీవ్ రెడ్డి, ప్రసాద్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిలి శ్రీనివాస్, దుప్పె గణేశ్, కోఆప్షన్ సభ్యుడు గజానంద్, నాయకులు రాంకుమార్, సాహెబ్ రావు, రాజేందర్, గంగాధర్, సంజీవ్, దశరథ్, మాజీ ఎంపీపీ రాజేశ్, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చాకేటి లస్మన్న, ఎంపీటీసీ నర్సారెడ్డి, చాక్‌పెల్లి సర్పంచ్ మక్బుల్, సచిన్ పటేల్, రాంకుమార్, సర్పంచ్ రాజు, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కుభీర్ : గిరిజన మహిళలకు అవగాహన కల్పిస్తున్న నాయకులు

### కుభీర్‌లో..

కుభీర్, అక్టోబర్ 29 : హల్దా, వీరేగావ్ తండా, సేవాదాస్ నగర్, మార్లగొండ, గాలిసింగ్ తండా, కీరు నాయక్ తండా, నందపహాడ్, జుండ, రాజూరా, జుండ తండా తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి విఠల్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. వైస్ ఎంపీపీ ఎస్కే మొహియొద్దీన్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్, సహకార సంఘం చైర్మన్ రేకుల గంగా చరణ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నీల అనిల్, నాయకులు తూం రాజేశ్వర్, శంకర్ చౌహాన్, బీ పెంటాజీ, బొప్ప నాగలింగం, గోరేకర్ కాశీనాథ్, మండల బీఆర్‌ఎస్ శ్రేణులు, ఆయా గ్రామాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

తానూర్, అక్టోబర్ 29 : బీఆర్‌ఎస్‌తోనే ప్రజా సంక్షేమమని మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న పేర్కొన్నారు. ఆదివారం హిప్నెల్లి, హిప్నెల్లితండా, ఉమ్రి(కే) గ్రామాల్లో ఎమ్మె ల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ర్టాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. హంగిర్గా సొసైటీ చైర్మన్ నారాయణ్‌రావుపటేల్, వైస్ ఎంపీపీ జెల్లావార్ చంద్రకాంత్, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ యాదవ్, కోఆప్షన్ సభ్యుడు గోవింద్‌రావుపటేల్, సర్పంచ్‌లు పావులే రత్నమాల మారుతి, శ్యామ్‌పటేల్, మాజీ సర్పంచ్‌లు దార్మోడ్ రాములు, బాబాసాహెబ్, బీఆర్‌ఎస్ నాయకులు పీరాజీ, వీరేశ్, లక్ష్మణ్ పటేల్, మారుతి పటేల్, భగవాన్ పవార్, కరీం, షాన్‌వాజ్, దార్మోడ్ సుభాష్, మల్లేశ్, అంబాదాస్, కైలాస్, తదితరులు పాల్గొన్నారు.



తానూర్ : హిప్నెల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

### కారేగాంలో..

ముథోల్, అక్టోబర్ 29 : మండలంలోని కారేగాం గ్రామంలో ఆదివారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిందని పేర్కొన్నారు. దళితబంధు, షాదీముబారక్‌తో పాటు తదితర పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణనేనని స్పష్టం చేశారు. మరోసారి ప్రజలు ఆదరించి ఓటు వేస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఎవరో చెప్పిన మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. మరోసారి అభివృద్ధికే పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, నాయకులు ఆరీఫ్, బాబన్న, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, కోఆప్షన్ సభ్యుడ మగ్దూమ్, నాయకులు రవీందర్ రెడ్డి, మైసాజీ, మురళి, కిష్టయ్య పాల్గొన్నారు.

### లాబ్ధి గ్రామంలో..

బాసర, అక్టోబర్ 29 : మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరుతూ మండల బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం మండలంలో ప్రచారం నిర్వహించారు. లాబ్ధి గ్రామంలో గడగడపకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చిన అంశాలను ఇంటింటా తెలిపారు. ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కోర్వ శ్యామ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాసర : లాబ్ధిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ముథోల్ : కారేగాంలో ప్రచారం చేస్తున్న నాయకులు

# రేపు బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశం

బైంసా, అక్టోబర్ 29 : బైంసాలో ఈ నెల 31వ తేదీ మంగళవారం పట్టణ బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ హైమద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖత్‌గాంకు వెళ్లే మార్గంలో సంజీవ్ రెడ్డి ఫ్యాక్టరీలో ఈ సమావేశం 11 గంటలకు ఉంటుందని, పట్టణ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇందులో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మురళీగౌడ్, సంజీవ్ రెడ్డి, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి తోట రాము, సూరి, సాయినాథ్, భోజారాం, దేవీదాస్, రాజు, ఫేరోజ్, ఖాలీద్, ఆశా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ హైమద్, నాయకులు

## ఆర్థిక సాయం

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 29 : సిరికొండకు చెందిన కంటి యశోద ఇల్లు వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఆదివారం సర్పంచ్ ఓరగంటి నర్మదాపెంటన్న, ఎంపీటీసీ పర్వీన్ లతీఫ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు, ఉపసర్పంచ్ తోకల చిన్న రాజన్న, వ్యవసాయ శాఖ డైరెక్టర్ రాజన్న బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రభుత్వ పాఠశాల చైర్మన్ లక్ష్మణ్, లస్మన్న, నర్సయ్య, గణేశ్, సురేశ్, నర్సయ్య, దయాకర్, భీమన్న, ఆశన్న, స్వామి, అజయ్ పాల్గొన్నారు.

తాంసి, అక్టోబర్ 29 : పొన్నారి గ్రామానికి చెందిన రాజనాల శ్రీధర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం తలమడుగు గ్రామానికి చెందిన మాల సంక్షేమ సంఘం సభ్యులు రూ.5 వేల నగదుతోపాటు నెలకు సరిపడ నిత్యావసర సరుకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చంటి, నాయకులు గంగన్న, ముచ్చ రఘు, భూత దేవన్న, కాడే శ్రీనివాస్, లింగాల రాకేశ్, రవి, దేవీదాస్, రాజేశ్వర్, విష్ణు వర్ధన్, రావుల రవి, ఆడెల్లు, సంజీవ్, పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ

బోథ్, అక్టోబర్ 29 : బోథ్‌కు చెందిన అలంబన సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్నందున వీటిని అందజేసినట్లు పేర్కొన్నారు. సొసైటీ సభ్యులు భూషణ్, రూపేశ్, మురళి, ఉమేందర్, నవీన్, గణేశ్, కే శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.